Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 150 పేజీలు 8 వెల : 5 బుధవారం 10 డిసెంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను


ఉత్తేజిత దినపత్రిక UV9
Contact : 94401 40418, 63038 17489



## ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్ రద్దు కేసు

విచారన నేటికి వాయిదా వేసిన సుప్రీం కోర్టు



# రెవెన్యూ సేవలను మరింత సులభతరం

- •రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు
- •ఆటో మ్యుటేషన్ జరగాల్సిందే
- •2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి
- •రెవెన్యూ అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు
- •పాస్‌పోర్ట్ తరహా కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి

అమరావతి: రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని ఆ శాఖ ఉన్నతాధి కారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాలని ఆయన పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలని ఆయన ఉన్నతాధి కారులకు స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తోపాటు ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ఈ సందర్భంగా వారికి సూచించారు. రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని వారికి తెలిపారు. ప్రతి నెలా రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహిస్తానని

మిగతా 2లో




# అమెరికాలో బిజీగా మంత్రి లోకేశ్

**పెట్టుబలు కోసం పలు సంస్థలతో భేటీ**

అమరావతి: అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో సమావేశ మయ్యారు. అమరావతిలో డిజైన్ / ఇన్నోవేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్‌తోనూ భేటీ అయ్యారు. ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలన్నారు. శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డితో సమావేశమై.. ఏపీలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరితోనూ మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌తో సమావేశమై..

అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ రీసెర్చ్ వింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. రిగెట్టి కంప్యూటింగ్ సీటీవో డేవిడ్ రివాస్‌తో భేటీ అయ్యారు. ఏపీలో ఎలక్ట్రోలైజర్ తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# గ్లోబల్ సమ్మిట్ విజయవంతం

- తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- పేదల్లో నిరుపేదలకు సహాయానికే ప్రాధాన్యం
- విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం
- ఆవిష్కరణ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

2లో..





గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించుకోవడం సంతోషకరం అన్నారు. ÷ాలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది.




2లో..

## ప్రయాణికుల సమస్యలపై ఆరాతీయండి

- ఉన్నతాధికారులకు కేంద్ర మంత్రి ఆదేశం
- ఇండిగో సంక్షోభంపై మంత్రి రామ్మోహన్ దృష్టి
- ఎయిర్‌పోర్టులకు ప్రత్యేక బృందాల తరలింపు
- కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం



2లో..

భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు

# పెట్టుబడి

- మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకట
- ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ
- స్వాగతించిన ప్రధాని మోడీ



2లో..

## తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు

ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్



2లో..

# జపాన్‌లో భారీ భూకంపం..

- రిక్టార్ స్కేల్‌పై 7.2 తీవ్రత నమోదు
- భారీగా ఎగసిపడుతున్న రాకాసి అలలు
- సునామీ హెచ్చరికలు జారీ!

## సోనియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపి యాదవ్



న్యూఢిల్లీ: రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సోనియా గాంధీని కలిసి ఆమెకు 79వ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. శ్రీమతి సోనియా గాంధీకి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు మరియు శు భాభినందనలను తెలియజేశారు. జాతీయ రాజకీయాల్లో సోనియా గాంధీ దీర్ఘకాలిక సేవలు, నాయకత్వం, ప్రజాసేవ పట్ల సోనియా గాంధీ నిబద్ధతకు గాఢమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సందర్భంలో అనిల్ కుమార్ యాదవ్ సోనియా గాంధీ ఆశీర్వాదాలు కూడా పొందారు. దేశవ్యాప్తంగా ఎంతోమందికి స్ఫూర్తినిచ్చే ఆమె మార్గనిర్దేశక పాత్రను ఆయన ప్రశంసించారు.

# తెలంగాణ రైజింగ్ సమ్మిట్

**ముగింపు వేడుకల్లో ఆకట్టుకున్న డ్రోన్ షో**




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ డ్రోన్ షో అందరిని ఆకట్టుకుంది. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలను వివరించే థీమ్‌లతో డ్రోన్ షో ఏర్పాటు చేశారు. గిన్నిస్ బుక్ రికార్డు సాధించేలా 3 వేల డ్రోన్‌లతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. గతంలో అబుదాబిలో డ్రోన్ల ప్రదర్శనను మించి దీనిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ వరల్డ్ రికార్డు సభ్యులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధృవపత్రాన్ని అందజేశారు. ఈ సమ్మిట్ 2025 ముగింపు వేడుకల్లో భారీగా బాణసంచా కాల్చారు. ఈ వెలుగుల్లో గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణం ప్రత్యేక శోభను సంతరించుకుంది

# రెవెన్యూ సేవలను మరింత సులభతరం




వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తు న్నామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. గత పాలకులు చేసిన పాపాల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగు తున్నాయని మండిపడ్డారు. ఏడాదిన్నరగా వైసీపీ ప్రభుత్వ పాపాలు కడిగేందుకు కృషి చేస్తున్నందు వల్లే ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకునేందుకు గత పాలకులు అస్తవ్యస్తం చేసిన విధానాలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయని పేర్కొన్నారు. 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశామని వివరించారు. అవినీతి,అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించారన్నారు. జాయింట్ కలెక్టర్లు లేని జిల్లాలకు వెంటనే వారిని నియమించాలని సీఎం ఆదేశించారని చెప్పారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పని చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. భూ సమస్యలన్నింటికీ ఇకపై జాయింట్ కలెక్టర్లదే బాధ్యత అని మంత్రి అనగాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 'జీరో ఎర్రర్ రెవన్యూ వ్యవస్థ' ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో రెవెన్యూశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి.. కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్టు కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా.. అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన తప్పుల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగుతు న్నాయని విమర్శించారు. ' గత పాలకులు చేసిన అస్తవ్యస్తవిధానాలు ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి వస్తున్నాయి. మొత్తం 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాం. జేసీలు లేని జిల్లాలకు వెంటనే జేసీలను నియమించాలని సీఎం ఆదేశించారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. భూ సమస్యలన్నింటికీ ఇక జేసీలదే బాధ్యత చెప్పారు' అని అనగాని వెల్లడించారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని అనగాని పేర్కొన్నారు. భూ వివాద రహిత ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు ప్రతి బుధవారం కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై గురువారం మంత్రి వర్గ ఉపసంఘం భేటీకానున్నట్లు తెలిపారు.

# జపాన్‌లో భారీ భూకంపం..

హొక్కైడో: జపాన్ తీరంలో తీవ్ర భూకపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోదైంది. సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతున్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. జపాన్ తూర్పు తీరంలో సంభవించిన భారీ భూకంపం కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9.13 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. ఇది 30 మైళ్ల కంటే ఎక్కువ లోతులో కేంద్రీకృతమై ఉంది. దీంతో అక్కడి అధికారులు హొక్కైడో, అమోరి, ఇవాటే ప్రిఫెక్చర్ల పసిఫిక్ దీవులకు ముందస్తు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే మాత్రం దీని తీవ్రత 7.6గా అంచనా వేస్తుంది. ఇది సాధారణంగా రాబోయే పెద్ద భూకంపాన్ని సూచించే సంకేతం. సాధారణంగా ఈ స్థాయి భూకంపాలు తలెత్తితే తీవ్రమైన నష్టాన్ని, గణనీయమైన విధ్వంసాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయి. సునామీలు ఎంత వినాశకరమైనవో జపాన్‌కు బాగా తెలుసు. 2011 టోహోలో వచ్చిన భూకంపం, సునామీ విపత్తు చరిత్రలో అత్యంత దారుణమైన విపత్తులలో ఒకటి. దీని వలన 375 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. 20 వేల మంది మరణించినట్లు అంచనా. ఇది ఫుకుషిమా అణు ప్రమాదానికి సమానం. అంతర్జాతీయ అణు సంఘటన స్కేల్‌లో చెర్నోబిల్‌తో పాటు ఏడవ రేటింగ్ పొందిన ఏకైక సంఘటన ఇది. ఈ ప్రమాదం పరిణామాలు కనీసం 2051 వరకు కొనసాగుతాయని భావిస్తున్నారు.

# ప్రయాణికుల సమస్యలపై ఆరాతీయండి

న్యూఢిల్లీ: ఇండిగో విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల కార్యకలాపాలపై 24 గంటల సమీక్షను ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, ప్రయాణికుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులను ప్రధాన విమానాశ్రయాలకు పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ విషయంపై రామ్మోహన్ నాయుడు 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. "డిసెంబర్ 3వ తేదీ నుంచి ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు మొదలైనప్పటి నుంచి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాయి," అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిణామాలను "అసాధారణ పరిస్థితి"గా అభివరి?ంచిన ఆయన, ఉన్నతస్థాయిలో తక్షణ జోక్యం అవసరమని స్పష్టం చేశారు. ఇటీవల తమ మంత్రిత్వ శాఖ, డీజీసీఏ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వెళ్లి తనిఖీలు చేయాలని, ప్రయాణికులతో మాట్లాడి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, ఎయిర్‌లైన్ సిబ్బంది సేవలపై ఆరా తీయాలని సూచించారు. ప్రయాణికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, గత కొన్ని రోజులుగా కార్యాచరణ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీంతో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రధాన విమానాశ్రయాల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ప్రయాణికులు సోషల్ మీడియాలో భారీ క్యూలు, చెక్-ఇన్ ప్రక్రియలో జాప్యం, విమానాల సమాచారంపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి అధికారుల నివేదికలు అందిన తర్వాత, రానున్న 24 గంటల్లో మంత్రిత్వ శాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది. దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంలో చిక్కుకుంది. సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో.. తీరుతో ప్రయాణికుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో ఇండిగో విమానాలు రద్దయ్యాయి.. అయితే.. కొన్ని విమానాలు మాత్రం ఆలస్యంగా నడుస్తున్నాయి.. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు గోవా, అహ్మదాబాద్‌లో సర్వీసులు రద్దయ్యాయి.. సాంకేతికలోపం, సిబ్బంది కొరతతో విమానసేవల్లో సమస్యలు మొదలయ్యాయి.. ఈ క్రమంలో ఇండిగో ఫ్లైట్స్ క్యాన్సిలేషన్స్ ఎఫెక్ట్ పెళ్లిళ్లు, శుభకార్యాలపై కూడా పడుతోంది.. ఓచోట కొత్త జంట వాళ్ల రిసెప్షన్‌కి వాళ్లే వెళ్లలేకపోతే.. మరోచోట పెళ్లికొడుకు ఎయిర్‌పోర్ట్‌లో ఇరుక్కుపోయాడు.. ఈ వారం ఇండిగో విమానాల రద్దు కారణంగా వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు, అయితే ఈ అంతరాయం ముఖ్యంగా వధూవరులను తీవ్రంగా దెబ్బతీసింది. ఒక జంట వీడియో కాల్ ద్వారా తమ వివాహ రిసెప్షన్‌కు జరుపుకుంటే.. మరికొందరు వివాహ వేడుకలను రద్దు చేసుకోడానికి రెడీ అయ్యారు. కొందరైతే పెళ్లి వాయిదా వేయడం ఇష్టం లేక ఖరీదైన చార్టర్ ఫ్లైట్‌ను బుక్ చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఓ యువకుడు తన వెడ్డింగ్ కార్డును చూపిస్తూ..ఎయిర్‌లైన్స్ సమస్య కారణంగా నా పెళ్లికి నేను హాజరుకాలేకపోతున్నాను అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేస్తూ..ఇది నా స్వంత పెళ్లి.. కానీ నేను వెళ్లలేకపోతున్నాను..ఏం చేయాలి యార్ అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందించారు. ఓ యూజర్ ..అతను త్వరగా వివాహం చేసుకోవాలని, అతని సమస్యలన్నీ శాంతియుతంగా పరిష్కారమవ్వాలని, విమానాశ్రయాలలో చిక్కుకున్న ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ప్రార్థిస్తున్నాను అంటూ స్పందించారు.

# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని

అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

# ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్ రద్దు కేసు

**విచారన నేటికి వాయిదా వేసిన సుప్రీం కోర్టు**

న్యూఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారించి.. ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పిటిషన్‌పై నవంబర్ 18వ తేదీనే వాదనలు జరగాల్సి ఉంది. కానీ ప్రభాకర్ రావు తరపు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో.. ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది.ఇక ఈ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్ ఇవ్వకుండా విసిగించడంతోపాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనలను వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రీసెట్ చేయాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురి కీలక నేతలపై ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు సైతం ఆరోపించారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఫోన్ ట్యాపింగ్ అంశంపై వాస్తవాలు వెలికి తీయాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్‌లో కీలకంగా వ్యవహరించిన పలువురు ఉన్నతాధికారులను సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. దాంతో ఫోన్ ట్యాపింగ్ జరిగింది వాస్తవమని సిట్ అధికారుల ధృవీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులను అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసులో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు.. అమెరికాలో ఉన్నారు. ఆయనను భారత్‌కు రప్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు ప్రయత్నాలు చేసింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభాకర్ రావు.. సిట్ అధికారులు అరెస్ట్ చేయకుండా ఉండాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రభాకర్ రావును ముందస్తు అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అనంతరం ఈ కేసు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు.. సిట్ అధికారులు సంధించిన పలు ప్రశ్నలకు ఎటువంటి సమాధానాలు ఇవ్వలేదు.

## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

న్యూఢిల్లీ: మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29)

మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు.

# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

**ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత**

**పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు**

**ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సిఇవో**

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు.ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు పక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని

బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. తీవ్ర ఇబ్బందుల నడుమ.. డిసెంబర్ 5న 700 ÷÷-లట్లైను మాత్రమే నడపగలిగామని సీఈఓ వెల్లడించారు. అయితే.. సోమ, మంగళవారాల్లో పరిస్థితులు కాస్త మెరుగవ్వడంతో మొత్తం 1800 విమానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుతం.. 138 గమ్య స్థానాలకు ఇండిగో ప్రయాణాలు కొనసాగుతు న్నాయన్న ఆయన.. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం(అ|నిబిసజీ ఉనీలబి)తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. కేంద్రంతో పూర్తి సహకారంతో ముందడుగు వేస్తున్నట్టు తెలిపారు.

# గ్లోబల్ సమ్మిట్ విజయవంతం



హైదరాబాద్: తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యా రన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు.విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ రూపుదిద్దుకుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది.

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి.. దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.రాష్టం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పన లో

పాలుపంచుకున్నారు.అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు-జోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది. హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశిరచింది. 2047 నాటికి జాతీయ జిఎస్‌డిపిలో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది.పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యంగా ఈ డాక్యుమెంట్ రూపొందింది. ఆనంద్ మహీంద్రా తదితరుల సమక్షంలో దీనిని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

# నకిలీ మందులను అరికట్టాలి













జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**కర్నూలు , డిసెంబర్ 9 :-ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 09.**

నకిలీ మందుల ను అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు.మంగళవారం విజయవాడ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కర్నూలు , విశాఖపట్నం రీజనల్ లేబరేటరీలను మరియు 9 డిప్యూటీ డైరెక్టర్ మరియు ఏడి కార్యాలయాలను వర్చువల్ గా ప్రారంబించారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ నూతన భవనాలను, లేబరేటరీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా మందులను పరీక్షించి, అనవసర మందులు, నకిలీ మందులు నియంత్రించబడి, ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందుతాయని తెలియజేశారు.కర్నూలులో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో నూతనంగా రూ.2.78 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసిన డిప్యూటీ డైరెక్టర్, డ్రగ్స్ కంట్రోల్ మరియు రీజనల్ లేబరేటరీ భవనాలను ఫిజికల్ గా జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఔషధ దుకాణాల యజమానులతో మాట్లాడుతూ... ఔషధ దుకాణాలలో నకిలీ మందులను, కాలం చెల్లిన మందులను అమ్మ రాదన్నారు..ప్రజలు యాంటీ బయాటిక్స్ ను అధిక మోతాదులో, వారి ఇష్టానుసారం దుకాణాల నుండి కొని వాడుతున్నారని, వీటిని అధిక మోతాదులో వాడడం వల్ల రోగనిరోధక శక్తి క్షీణించి, ఇతర రోగాల బారిన పడి చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ తెలిపారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేనిదే వాటిని అమ్మరాదని కలెక్టర్ దుకాణాల యజమానులను కోరారు. వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ల ద్వారానే మందులనే ప్రజలకు అందించాలని కోరారు. మరి కొద్ది రోజుల్లో ఈ లేబరేటరీకి ఇంకా అత్యాధునిక పరికరాలు వస్తాయని తెలిపారు. ఇక్కడకు అన్ని జిల్లాల నుండి వచ్చే మందులను పరీక్షించి, నకిలీ మందులు, కాలం చెల్లిన మందు ల వివరాలు ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అన్ని విధాల కృషి చేస్తూ ఉన్నదని, అందులో భాగంగా పేద ప్రజలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యే వైద్యం ను ఉచితముగా అందిస్తూ ఉందని తెలిపారు.. ప్రస్తుతం ప్రజలు ప్రతి అనారోగ్య సమస్యకు మందులు వాడుతున్నారని, దానిని తగ్గించుకోవాలని , ప్రకృతి పరంగా జబ్బును నయం చేసుకోవడం మంచిదని తెలిపారు. విదేశాలలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు కొనే అవకాశమే లేదని కానీ మన దగ్గర విచ్చలవిడిగా మందులు కొని వాడుతున్నారని దీనిని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఔషధ దుకాణాల యజమానులను కోరారు.లాబరేటరీ ని ప్రారంభించిన అనంతరం పరికరాలను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. అవి ఏ విధంగా వినియోగిస్తారు , వాటి వల్ల ఉపయోగాలను టెక్నిషియన్లు , అధికారులు వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిఎంహెచ్వో భాస్కర్ , డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా , డిప్యూటీ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ నాగ కిరణ్ కుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్ హరిహర తేజ , డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న , సిబ్బంది మరియు ఔషధ దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## సచివాలయ సేవల్లో పురోగతి సాధించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### స్క్రబ్ టైఫస్‌పై గ్రామ స్థాయిలో అవగాహన తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, :-ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 09.**



జిల్లాలోని సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించి పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఈఓఆర్డిలతో గ్రామ సచివాలయ సర్వీసులు మరియు స్వామిత్వ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎల్డిఓ శివారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లలితాబాయి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిటిజన్ ఈ-కెవైసీ విషయంలో నంద్యాల (అర్బన్), పాములపాడు, పగిడ్యాల, కొత్తపల్లి, బండి ఆత్మకూరు, కొలిమిగుండ్ల, సిరివెళ్ల, చాగలమర్రి, బనగానపల్లె (రూరల్), ఆత్మకూరు మండలాల్లో పురోగతి తగ్గిందని, ఈ నెల 12లోపు పెండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. చిల్డ్రన్ వితౌట్ ఆధార్ నమోదు విషయంలో రుద్రవరం, బండి ఆత్మకూరు మండలాల్లో అధిక పెండింగ్ ఉన్నందున మహిళా కార్యదర్శులతో సమన్వయం చేసి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పాన్ అప్డేషన్‌లో నంద్యాల (అర్బన్), కొలిమిగుండ్ల, మహానంది, ఉయ్యాలవాడ మండలాల్లో పెండింగ్ ఉన్నదని, లక్ష్యాన్ని సమయానికి పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు శాతాన్ని మెరుగుపరచాలని, రీవెరిఫికేషన్ ఆఫ్ జియో కోఆర్డినేట్స్‌లో ఇంకా 971 పెండింగ్ ఉన్నందున వాటిని పూర్తిచేసి జిల్లాను మంచి స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. జియో కోఆర్డినేట్స్, కౌశలం, మ్యాండేటరీ బయోమెట్రిక్స్ వంటి అంశాల్లో వందకు వంద శాతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తల్లికి వందనం పథకంలో నగదు జమ కాకుండా ఉన్న అర్హులకు ఎన్పిసిఐ ఖాతాలు తెరిపించి చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో నంద్యాల (అర్బన్), సిరివెళ్ల, డోన్, బనగానపల్లె మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ పరిశీలనలో స్వచ్ఛమైన త్రాగునీరు అందించే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

**స్క్రబ్ టైఫస్‌పై తప్పనిసరిగా అవగాహన**

స్క్రబ్ టైఫస్ వ్యాధి వ్యవసాయ క్షేత్రాల్లో ఉండే సూక్ష్మ కీటకం కాటు వల్ల వస్తుందని, చర్మంపై నల్ల మచ్చ, దద్దుర్లు, తీవ్రమైన జ్వరం, నీరసం, తలనొప్పి, వణుకు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయని కలెక్టర్ వివరించారు. ఈ వ్యాధిని ఎలిసా పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చని, నిర్ధారణ అనంతరం డాక్సీసైక్లిన్, ఏజిత్రోమైసిన్ టాబ్లెట్లతో చికిత్స పొందవచ్చని తెలిపారు. మండల స్థాయిలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని వైద్యాధికారులకు సూచించారు.

**స్వామిత్వం కార్యక్రమంలో వేగవంతమైన పురోగతి**

స్వామిత్వా వెక్టరైజేషన్ ప్రక్రియను నిష్పత్తి తగ్గకుండా వేగంగా పూర్తిచేయాలని, 9(2) నోటీసులను త్వరగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పగిడ్యాల, గోస్పాడు, బనగానపల్లె, బండి ఆత్మకూరు మండలాల్లో పురోగతిని సాధించాలన్నారు.

డిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

## సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు.....

**రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ రైతు సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 10 న సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు.....**

**ఆస్పరి లో జరుగు నిరసన కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ గారు రాక**

**బి.గిడ్డయ్య...సిపిఐ జిల్లా కార్యదర్శి.....**

**కర్నూలు..:-ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 09.**

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అధిక వర్షాలు, తుఫానుల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రేపు (డిసెంబర్ 10న) జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ,మండల కేంద్రాల్లో జరుగు నిరసనలు, జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య రైతులకు,ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కర్నూలు లో స్థానిక సి.ఆర్.భవన్ నందు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కార్యదర్శులు ఎస్. మునెప్ప %చీ%. లెనిన్ బాబులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాలు తుఫానులు కారణంగా రైతుల పండించిన ఉల్లి, టమోటా, పత్తి, వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని,పత్తి రైతుల బాధలు వర్ణాతీతం అని, రైతులు పత్తి పంటను అమ్ముకోవడం చాలా ఇబ్బందికరంగా మారిందని సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రకరకాల షరతుల తో రైతులను వేధిస్తున్నారని దీని కారణంగా రైతులు పత్తి పంటను అమ్ముకోలేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, తేమ శాతం 12 శాతం పైగా ఉందని పత్తిని సీసీఐ ద్వారా కొనకుండా తిరస్కరిస్తున్న కారణంగా బయట తక్కువ రేటుకి పత్తిని అమ్ముకొని నష్టపోతున్నారని తక్షణమే షరతులను తొలగించి, పత్తి లో 20 తేమ శాతం ఉన్నప్పటికీ,సిసిఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో డిసెంబర్ 10 న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,మండల కేంద్రమైన ఆస్పరిలో జరుగు రోడ్డు దిగ్బంధనం నిరసన కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ గారు పాల్గొంటారని,జిల్లా వ్యాప్తంగా జరుగు నిరసన కార్యక్రమాలలో రైతు సోదరులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్. మునెప్ప,%చీ%.లెనిన్ బాబు పాల్గొన్నారు.

బి.గిడ్డయ్య
సిపిఐ జిల్లా కార్యదర్శి,

## ప్రసూతి మరణాలను పూర్తిగా తగ్గించాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, --ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 09.**



ప్రసూతి మరణాలను పూర్తిగా తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్య అధికారులను ఆదేశించారు. .మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో వైద్య శాఖకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కీలక పనితీరు సూచికలు) పై వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శాఖకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ అమలులో వంద శాతం పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీలకు అందించే యాంటీ-నేటల్ కేర్ (%ANC%) సేవలు తప్పనిసరిగా 100 శాతం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. ప్రతి గర్భిణీ స్త్రీని రిజిస్టర్ చేసి, నిర్ణీత కాలపట్టిక ప్రకారం సకాలంలో ఆరోగ్య పరీక్షలు, అవసరమైన రక్త పరీక్షలు, హీమోగ్లోబిన్ స్థాయి, బీపీ, బరువు, టీకాలు, పోషకాహారానికి సంబంధించిన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు..శిశు మరణాల శాతాన్ని కూడా పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ ఆదేశించారు. అంటు వ్యాధుల వల్ల మరణాలను తగ్గించడం, సకాలంలో వైద్య సేవలు అందించడం కోసం వైద్యాధికారులు కృషి చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఆదేశించారు..విలేజ్ హెల్త్ %డ% వెల్నెస్ సెంటర్ లకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడిసిఎల్, డిపిఓ లను ఆదేశించారు..ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ నమోదు లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు...ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఫేషియల్ రికగ్నైజేషన్ కు సంబంధించి 100 శాతం అటెండెన్స్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.
సమావేశంలో సిపిఓ భారతి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు..

## గుదిబండగా మారిన వీసాల జారీ

ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఘులిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని..

# నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి



**గోవా నైట్ క్లబ్‌లో సిలిండర్ పేలుడు.. 25 మంది దుర్మరణం**

**ఊపిరాడకే ఎక్కువ మంది మృతి**

**అనుమతుల్లేని నిర్మాణం.. కూల్చివేతను అడ్డుకున్న ఉన్నతాధికార గణం**

పణజీ: నిర్లక్ష్యానికి గోవాలో 25 నిండు ప్రాణాలు బలయ్యాయి. అనుమతి లేకుండా నిర్మించిన ఇరుకైన ద్వారాలున్న భవనంలో ఏర్పాటు చేసిన నైట్ క్లబ్‌లో శనివారం రాత్రి సిలిండర్ పేలి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీనికి బాణసంచా తోడు కావడంతో తీవ్రత పెరిగింది. పణజీకి 25 కిలోమీటర్ల దూరంలోని అర్పోరాలో ఉన్న 'బిర్చ్ బై రోమియో లేన్' నైట్‌క్లబ్‌లో రాత్రి 11.45 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. అగ్ని ప్రమాదం జరిగిన మొదటి అంతస్తు నుంచి అంతా గ్రౌండ్ ఫ్లోర్‌కు రాగా.. అక్కడా ఊపిరాడక ఎక్కువ మంది చనిపోయారు. చనిపోయిన వారిలో ఐదుగురు పర్యాటకులు, 20 మంది సిబ్బంది ఉన్నారు. ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రధాని ప్రకటించారు.

**ఇరుకు ద్వారాలతో..**

ప్రాథమిక విచారణ ప్రకారం.. మొదటి అంతస్తులో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇరుకైన ద్వారాలు ఉండటంతో క్లబ్‌కు వచ్చినవారు, సిబ్బంది వేగంగా బయటకు రాలేకపోయారు. కొంత మంది గ్రౌండ్ ఫ్లోర్‌కు వచ్చినా అక్కడ ఊపిరాడక చనిపోయారు. ప్రమాద సమయంలో క్లబ్‌లో 100 మంది ఉన్నారు. కిచెన్ ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌కు వచ్చినా చాలా మంది ప్రాణాలు కాపాడుకోలేకపోయారని హైదరాబాద్‌కు చెందిన ఫాతిమా షేక్ తెలిపారు. ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయని, దీంతో తాము క్లబ్ నుంచి పరుగెత్తుకుని బయటకు వచ్చామని, అప్పటికే క్లబ్ అంతా మంటల్లో చిక్కుకుందని ఆమె వివరించారు. వారాంతం కావడంతో క్లబ్ రద్దీగా ఉందని తెలిపారు. తాటాకులతో తాత్కాలిక నిర్మాణం ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయని వెల్లడించారు.

నృత్యాలు చేస్తున్న సమయంలో బాణసంచా వినియోగంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయని ఓ పర్యాటకుడు వెల్లడించారు.అగ్ని మాపక యంత్రాలు ప్రమాద స్థలికి చేరుకోవడానికీ అవకాశం లేకుండా పోయింది. 400 మీటర్ల దూరంలో నీటి ట్యాంకర్లను ఉంచి పైపుల ద్వారా సహాయక చర్యలు చేపట్టాల్సి వచ్చింది. అగ్ని ప్రమాదం అనంతరం నైట్ క్లబ్‌లో ఎగసిపడుతున్న మంటలు

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు**

చనిపోయిన పర్యాటకుల్లో నలుగురు దిల్లీకి, ఒకరు కర్ణాటకకు చెందినవారున్నారు. దిల్లీకి చెందిన సరోజ్ జోషి, అనితా జోషి, కమలా జోషి, వినోద్ కుమార్ మరణించారు. వీరిలో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందినవారు. కర్ణాటకకు చెందిన ఇషాక్ మృతి చెందారు.

చనిపోయిన సిబ్బందిలో ఉత్తరాఖండ్‌కు చెందిన ఐదుగురు, నేపాల్‌కు చెందిన నలుగురు, ఝార?ండ్, అస్సాంలకు చెందిన ముగ్గురేసి మంది, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన ఇద్దరేసి మంది, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒకరున్నారు.

**నలుగురి అరెస్టు**

క్లబ్ యజమానితోపాటు జనరల్ మేనేజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తెలిపారు. ఇప్పటికే క్లబ్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజీవ్ మోదక్, జనరల్ మేనేజర్ వివేక్ సింగ్, బార్ మేనేజర్ రాజీవ్ సింఘానియా, గేట్ మేనేజర్ రియాంశు ఠాకుర్లను అరెస్టు చేశామని చెప్పారు. యజమానులు సౌరవ్ లూథ్రా, గౌరవ్ లూథ్రాలను త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. గాయపడిన వారికి రూ.50,000 చొప్పున అందిస్తామని తెలిపారు.క్లబ్‌ను సౌరవ్ లూథ్రా అనే వ్యక్తి నిర్వహిస్తున్నారని, ఆయనకు భాగస్వామి అయిన గౌరవ్ లూథ్రాతో విభేదాలున్నాయని అర్పోరా-నగోవా సర్పంచి రోషన్ రేడ్కర్ తెలిపారు. ఒకరిపై ఒకరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసుకున్నారని, తనిఖీ చేయగా క్లబ్ నిర్మాణానికి అనుమతి లేదని వెల్లడైందని వివరించారు.

# రాష్ట్రం.. స్పీడ్‌కు బ్రాండ్

**17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు**

**20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తాం**

**కష్టాల్లో మాకు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు**

**డాలస్ తెలుగు డయాస్పోరాలో మంత్రి లోకేశ్**

అమరావతి: 'వేగానికి ఏపీ బ్రాండ్‌గా నిలుస్తోంది. యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. పెట్టుబడుల కోసం అన్ని దేశాలకూ వెళ్తున్నాం. 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. వాటిద్వారా సుమారు 16 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. పెట్టుబడుల ఒప్పందాలను రాబోయే మూడు నెలల్లో గ్రౌండింగ్ చేస్తాం' అని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి.. డాలస్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొన్నారు. డాలస్‌లో తెలుగు డయాస్పొరాకు హాజరైన మంత్రి లోకేశ్‌తో కరచాలనం చేస్తున్న స్థానిక తెలుగు ప్రజలుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'చంద్రబా బును వైకాపా ప్రభుత్వం 53 రోజులు అక్రమంగా జైలులో ఉంచినప్పుడు ప్రవాసాంధ్రులు మద్దతుగా నిలిచారు. మాకు అండగా నిలిచిన వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం' అని అన్నారు. 'చదువుకుని మంచి ఉద్యోగాల కోసం మీరు ఇంత దూరం వచ్చారు. కేవలం జాబ్ సీకర్స్‌గా మాత్రమే కాకుండా.. జాబ్ క్రియేటర్స్‌గా తయారుకావాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మీకు అండగా ఉంటుంది' అని లోకేశ్ అన్నారు. విదేశాల్లో చదువుకోవాలనుకునే వారికి వచ్చే ఏడాది నుంచి 'కలలకు రెక్కలు' పేరుతో అండగా నిలుస్తామని చెప్పారు.



'తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ దేశానికి చాటి చెప్పారు. అభివృద్ధి చేసి ఎన్నికల్లో విజయం సాధించవచ్చని చంద్రబాబు నిరూపించారు. చంద్రబాబు దార్శనిక నాయకుడు. గతంలో ఐటీ.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని అందిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన స్పీడ్‌ను ఇప్పటికీ అందుకోలేకపోతున్నా' అని చెప్పారు. 'ఏపీలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉంది. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అన్ని ప్రాంతాలనూ సమగ్రాభివృద్ధి చేస్తున్నాం. గుజరాత్, ఒడిశాలలో కొన్నేళ్లుగా ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల అభివృద్ధి సాధ్యమైంది. అలాగే ఏపీలోనూ ప్రభుత్వం కొనసాగింపు అవసరం. కలిసికట్టుగా పనిచేస్తామని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పదేపదే చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటుంది' అని పేర్కొన్నారు. డయాస్పొరాలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేస్తున్న మంత్రి లోకేశ్, కోమటి జయరాం తదితరులువారిని వదలిపెట్టను 'వైకాపా హయాంలో మనమంతా విధ్వంసకర పాలన చూశాం. ఇంటినుంచి బయటకు అడుగుపెట్టలేని పరిస్థితి. మెడపై కత్తి పెట్టినా జై తెలుగుదేశం అన్న చంద్రయ్య, స్థానిక సంస్థల ఎన్నికల్లో పుంగనూరులో ఎదురొడ్డి నిలబడ్డ అంజిరెడ్డి మనకు స్ఫూర్తి. ప్రజలను భయపెడుతూ వై నాట్ 175 అని వైకాపా అంటే.. వైనాట్ 11 అని ప్రజలే ఆ పార్టీని ప్రజలు భూస్థాపితం చేశారు. రెడ్‌బుక్ తనపని తాను చేసుకుపోతుంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదలిపెట్టం. నా తల్లిని అవమానించిన వారిని వదలిపెట్టను. స్త్రీలను గౌరవించాలనేది చంద్రబాబు విధానం' అని లోకేశ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షులు వేమూరు రవికుమార్, ఎన్ఆర్టీ తెదేపా యూఎస్ఏ సమన్వయకర్త కోమటి జయరాం, టెక్సస్‌లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్ పాల్గొన్నారు.

# ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా ?

ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ధి చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి  వెళ్లినా పూర్తిస్థాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దీశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమనాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్దరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు  తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది.  ఇండిగో సంక్షోభంపై

కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ధ రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని  లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏందన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి.

# టాప్ టెన్ బిలియనీర్ మంత్రులలో నలుగురు వాళ్లే..

**ఏపీ:** దేశంలోని రాజకీయ నేతల ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసులు వంటి వివరాలను అందించే అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా మరో నివేదికను వెల్లడించింది. నేషనల్ ఎలక్షన్ వాచ్ తో కలిసి ఏడీఆర్ ఈ రిపోర్టు వెల్లడించింది. ఏడీఆర్ – న్యూ నివేదిక ప్రకారం.. దేశంలోనే అత్యధిక మంది బిలియనీర్ మంత్రులను (రూ.100 కోట్లకు పైగా) కలిగిన రాష్ట్రంగా కర్ణాటక ఉంది. ఆ తర్వాతి స్థానంలో ( రెండో స్థానం) ఆంధ్రప్రదేశ్ కొనసాగుతూ ఉండటం విశేషం. అలాగే దేశంలో ఎక్కువమంది బిలియనీర్ మంత్రులు ఉన్న పార్టీల జాబితాలో తెలుగుదేశం రెండో స్థానంలో నిలిచింది.



ఆంధ్రప్రదేశ్ శాసనసభ విషయానికి వస్తే.. రాష్ట్రంలోని 25 మంత్రులలో ఆరుగురు బిలియనీర్లేనని నివేదిక వెల్లడించింది. ఏపీ మంత్రివర్గంలో సీఎం చంద్రబాబుతో కలిపి టీడీపీకి 21 మంది మంత్రులు ఉన్నారు. జనసేనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటుగా ముగ్గురు మంత్రులు ఉండగా.. భారతీయ జనతా పార్టీకి సత్యకుమార్ యాదవ్ ఒక్కరే మంత్రివర్గంలో కొనసాగుతున్నారు. అయితే టీడీపీకి ఉన్న 21 మంది మంత్రులలో ఐదుగురికి రూ.100 కోట్లకుపైగా ఆస్తులు ఉన్నట్లు ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. జనసేన మంత్రులలో ఒకరు బిలియనీర్ అని వెల్లడించింది.

ఏడీఆర్ రిపోర్టు ప్రకారం దేశంలోనే అత్యధిక మొత్తంలో ఆస్తులు ఉన్న మంత్రిగా.. ఏపీకి చెందిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. అత్యధిక మొత్తంలో అప్పులు కూడా ఆయనకే ఉండటం విశేషం. అలాగే దేశంలోని టాప్ టెన్ బిలియనీర్ మంత్రుల జాబితాలో నలుగురు ఏపీకి చెందిన వారు కావటం విశేషం. పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటుగా.. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ ఈ జాబితాలో ఉన్నారు. కేంద్ర మంత్రివర్గంలోని ఇద్దరితో కలిపి టీడీపీ మంత్రులలోని 96 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఏడీఆర్ నివేదిక తేల్చింది. ఇది దేశంలోనే అత్యధికమని పేర్కొంది. టీడీపీకి చెందిన మంత్రులలో టీజీ భరత్ మినహా మిగతా అందరిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు నివేదిక వెల్లడించింది. ఎన్నికల సమయంలో అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ఈ నివేదిక వెల్లడించింది.

27 రాష్ట్రాల్లోని మంత్రులు , మూడు కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రులు మొత్తం 643 మంది సమర్పి ంచిన అఫిడవిట్లను పరిశీలించిన అనంతరం ఈ నివేదిక వెల్లడిం చారు. ఎన్నికల సమయంలో తమపై నమోదైన కేసుల వివరాలతో పాటుగా ఆస్తులు, అప్పులు, చదువుకు సంబంధించిన వివరాలను అభ్యర్థులు అఫిడవిట్లో పొందుపరచాల్సి ఉంటుంది. ఈ అఫిడవిట్లను పరిశీలించిన అనంతరం ఏడీఆర్ ఈ నివేదికను వెల్లడించింది.

టీడీపీకి చెందిన రాష్ట్ర మంత్రులు 21 మందితో పాటుగా కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లను కూడా కలుపుకుంటే మొత్తం 23 మంది అవుతారు. 23 మందిలో 22 మందిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ నివేదిక తెలిపింది. 13 మందిపై సీరియస్ అభియోగాలు ఉన్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలోని బీజేపీ మంత్రిపై ఎలాంటి కేసులు లేవని వెల్లడించింది. రాష్ట్ర మంత్రివర్గంలో టీడీపీకి చెందిన ఒక మంత్రి, బీజేపీకి చెందిన ఒక మంత్రి, జనసేనకు చెందిన ఒక మంత్రిపై ఎలాంటి కేసులు లేవని ఏడీఆర్ నివేదిక వెల్లడించింది.

## భయానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన తురకపాలెం..

**ఏపీ:** భయం.. రోగానికంటే ప్రమాదకరమైంది.. రోగం క్రమక్రమంగా చంపితే.. భయం అప్పటిక ప్పుడు చంపేస్తుంది.. అదేదో సినిమాలో డైలాగ్. సినిమాల్లో డైలాగ్ చెప్పడం ఈజీనే కానీ.. జీవి తంలో మాత్రం చాలా కష్టం. చుట్టూ ఉన్న వాళ్లు, తెలిసిన మనుషులు, అప్పటిదాకా మనతో పాటు తిరిగిన వారు అనుకోని విధంగా మనల్ని వదిలి వెళ్తుంటే.. అందుకు కారణాలు కూడా స్పష్టంగా తెలియకుంటే.. ఏం జరుగుతుందోననే ఆందోళన చుట్టుముడుతుంటే.. తిన్నా తిన్నట్లు ఉండదు.. పడుకున్నా నిద్ర ఉండదు.. బతుకు, చావుల మధ్య ఊగిసలాడుతున్న ఆ స్థితే.. భయం.. ఆ భయాన్ని ఆ ఊరి జనం గత కొన్నిరోజులుగా అనుభవిస్తు న్నారు. గత కొన్ని రోజులుగా తమ కళ్ల ముందు జరుగుతున్న ఘటనలు వారిని మరింత భయపె డుతున్నాయి. వాస్తవమేదో, వదంతులేవో దేవుడె రుగు.. మమ్మల్ని బతుకించు దేవుడా అంటూ ఆ ఊరి జనం మొరపెట్టుకుంటున్నారు.. ఆ ఊరే తురకపాలెం.... మూడు నెలల వ్యవధిలో ఆ ఊరిలోని 23 మంది వరకూ చనిపోవటం ఊరిజనాన్ని నిలువెల్లా వణికిస్తోంది. ఆ భయం ఎంత వరకూ వెళ్లిందంటే చివరకు ఊరవతల రాయిని కూడా అనుమానించేలా పరిస్థితి వచ్చింది. తురకపాలెంలో సంభవిస్తున్న వరుస మరణాల



వెనుక మెలియాయిడోసిస్ లక్షణాలు కనిపిస్తున్నాయనే వార్తలు వచ్చాయి. అయితే అధికారులు వీటిని ధ్రువీకరించడం లేదు. మెలియాయిడోసిస్ ఇన్ఫెక్షన్ ఆనవాళ్లు కనిపించడం లేదని.. మరికొన్ని పరీక్షల ఫలితాలు వస్తేనే క్లారిటీ వస్తుందంటున్నారు. మరోవైపు ఇప్పటి వరకూ చనిపోయినవారిలో 9 మందికి మాత్రమే మద్యం తాగే అలవాటు ఉంది. భయం ఈ రేంజులో ఉండటంతో ఈ మరణాలకు పొలిమేర రాయి కారణమనే వదంతులు వచ్చాయి.. గ్రామస్థుల భయాన్ని తొలగించేందుకు అధికారులు కూడా ఆ రాయిని సరిచేశారంటే.. తురకపాలెం ప్రజల భయం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఊరి జనం చెప్తున్న వివరాల ప్రకారం తురకపాలెంలోని ఓ కాలనీలో సుమారుగా మూడు నెలల కిందట పదిమంది మరణించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు. పూజల తర్వాత నాలుగువైపులా పొలిమేరల్లో రాయిని ప్రతిష్ఠించారు. అయితే ఇందులో ఓ రాయిని సరిగా నిర్మించలేదని.. అందులో అక్షరం తప్పుగా రాశారని గ్రామస్థులు చెప్తున్నారు. ఇదే మరణాలకు కారణమని పుకార్లు బయల్దేరాయి. ఈ పొలిమేర రాయిని సాధారణ స్థితిలో ఏర్పాటుచేస్తే పరిస్థితి సాధారణంగా మారుతుందని కొంతమంది నమ్ముతున్నారు. దీంతో అధికారులు కూడా వారిలో ధైర్యం నింపేందుకు ఈ పొలిమేర రాయిని గురువారం సరిచేయించారు. దీంతో తురకపాలెం లోని ఓ వర్గం ఊపిరి పీల్చుకుంది.

గుంటూరు జిల్లా తురకపాలెంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకు న్నారు. బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించాలని, వారి ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రతి వ్యక్తికి తక్షణ ఆరోగ్య పరీక్షలు (కిడ్నీ, షుగర్, బీపీ టెస్టులు మొదలైనవి) నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభమైన వైద్య చర్యల ప్రగతిపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ ఇవ్వాలని ఆదేశించారు.

## విశాఖపట్నానికి బుల్లెట్ రైలు రాకుండా అడ్డుకున్నారా..



**ఏపీ:** మీదుగా బుల్లెట్ రైలు ప్రతిపాదనలు వచ్చిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నుంచి చెన్నైకు బుల్లెట్ రైలు రాబోతోందని కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది.. అయితే ఇటీవల ఏపీ మీదుగా వచ్చే ఈ బుల్లెట్ రైలు రూట్ అమరావతి మీదుగా ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు వార్తలొచ్చాయి. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా ఓ ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి బుల్లెట్ రైలు విశాఖమీదుగా ప్లాన్ చేశారని.. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం సౌత్ కారిడార్ ప్లాన్ నుంచి విశాఖపట్నంను తొలగించి .. అమరావతి మీదుగా వెళ్లేలా చూడాలని కేంద్రానికి రిక్వెస్ట్ చేసినట్లుగా కొందరు ప్రచారం చేస్తున్నారు.

బుల్లెట్ రైలు విషయంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఈ ప్రచారంపై ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. 'బుల్లెట్ ట్రైన్ సౌత్ కారిడార్ ప్లాన్ నుంచి విశాఖను తీసేసి అమరావతిని పెట్టారని సోషల్ మీడియాలో ఒక వర్గం వారు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. ఈ తప్పుడు వార్తను ప్రచారం చేయడానికి అమరావతి మునిగిపోయినట్లు ఒక ఫేక్ ఫొటోను కూడా వాడారు. దురుద్దేశ్యంతో ఇలా తప్పుడు ప్రచారాలు చేయడం సబబు కాదు. వాస్తవానికి కేంద్ర సహకారంతో దక్షిణాది రాష్ట్రాలు కలుపుతూ ఒక ప్రతిపాదన సిద్ధమవుతున్నది. ఇందులో ఆయా రాష్ట్ర రాజధానుల కలిపే ప్రతిపాదన మాత్రమే ఉన్నది. హైదరాబాద్, అమరావతి, బెంగళూరు, చెన్నై ఈ కారిడార్ లో ఉంటాయి. అంతే తప్ప విశాఖను తీసేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. దురుద్దేశ్యంతో ప్రాంతీయ విభేదాలు సృష్టించాలనే తలంపుతో ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టడంపై చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయి' అంటూ హెచ్చరించారు.

కేంద్రం దక్షిణాదిలో ఉన్న ఆయా రాష్ట్రాల రాజధానుల్ని కలుపుతూ బుల్లెట్ రైలు ప్రతిపాదనల్ని తీసుకొచ్చిందని.. ఈ క్రమంలోనే అమరావతి మీదుగా ప్లాన్ చేసినట్లు క్లారిటీ ఇచ్చారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం విషయంలో విశాఖపట్నాన్ని తొలగించే అంశమే ఉత్పన్నం కాదని ఫ్యాక్ట్ చెక్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ ప్రచారాన్ని నమ్మొద్దని.. తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తప్పవన్నారు.

## గండికోటలో రాత్రిపూట సిగ్గు లేకుండా ఇదేం పని..

**కడప:** ఏపీలోని కడప జిల్లా గండికోటకు చారిత్రక ప్రదేశంగా ప్రాముఖ్యత ఉంది. ప్రతిరోజూ ఇక్కడికి పర్యాటకులు తరలివస్తుంటారు. ఇటీవల గండికోట ప్రాంతంలో జరిగిన ఓ హత్య కలకలం రేపింది.. ఇంటర్ విద్యార్థిని హత్యకేసు ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. ఈ క్రమంలో తాజాగా జరిగిన ఓ ఘటన కలకలం రేపింది. గండికోటలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే సందర్శకులకు అనుమతి ఉంది. సినిమా షూటింగ్‌లు, ఫొటోషూట్‌లకు పురావస్తు శాఖ అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ కొందరు మాత్రం నిబంధనలు ఉల్లంఘించారు.

గండికోట పర్యాటక ప్రాంతానికి తెలంగాణ నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు షార్ట్‌ఫిల్మ్ షూట్ చేశారు. నిబంధనల ప్రకారం సాయంత్రం 6 తర్వాత అక్కడ ఉండకూడదు.. కానీ రాత్రి వేళలోకూడా షూటింగ్ కొనసాగింది. గండికోటలో రాత్రి 9 గంటల సమయంలో అనుమతులు ఉన్నాయంటూ షూటింగ్ చేసినట్లు తెలుస్తోంది. అయితే వారు గండికోటలో షార్ట్‌ఫిల్మ్ షూటింగ్ కోసం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు అనుమతి తీసుకున్నారని జిల్లా పురావస్తు శాఖ అధికారి దాకారెడ్డి చెబుతున్నారు. రాత్రిళ్లు ఎవరికీ అనుమతులు ఇవ్వలేదన్నారు. కానీ వీరు మాత్రం నిబంధనలు ఉల్లంఘించి రాత్రిపూట కూడా షూటింగ్ చేశారనే విమర్శలు వస్తున్నాయి. జులై 14న ఓ ఇంటర్ విద్యార్థిని హత్యకు గురైన ప్రాంతంలోనే ఇలా షూటింగ్ చేయడం ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

గండికోటలో సినిమా షూటింగ్‌లు, ఫొటోషూట్‌ల కోసం చాలామంది వస్తుంటారు. అందుకే ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అనుమతిస్తున్నారు. కానీ కొందరు మాత్రం రూల్స్‌ని పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది రాత్రి వేళల్లో అనుమతులు లేకుండా షూటింగ్‌లు చేస్తున్నారని చెబుతున్నారు. ఇటీవల హత్య జరిగిన ప్రాంతంలో ఇలా అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా తిరగడం సరికాదంటున్నారు. ఇంటర్ విద్యార్థిని హత్య తర్వాత పోలీసులు అలర్ట్ అయ్యారు.. గండికోటకు సమీపంలో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. అక్కడికి వచ్చే పర్యాటకుల



వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఇటీవల యూపీకి చెందిన ఓ యువతి రీల్స్ షూట్ చేసుకోవడానికి గండికోటకు వచ్చింది. పోలీసులు ఆమె వివరాలు సేకరించి.. ముందస్తు జాగ్రత్తగా భద్రత కూడా కల్పించారు. ఆమె రీల్స్ షూట్ చేసుకునే వరకు నిఘా ఉంచారు.. ఆ తర్వాత అక్కడి నుంచి పంపించారు. ఈ ఏడాది జులైలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని దారుణ హత్యకు గురైంది.. ఈ కేసులో పలువురు అనుమానితుల్ని ప్రశ్నిస్తున్నారు. ఈ హత్యకు పాల్పడింది ఎవరో తేల్చే పనిలో ఉన్నారు. ఈ ఘటన తర్వాత పోలీసులు గండికోట దగ్గర నిఘాను పెంచారు.

## అసెంబ్లీ సమావేశాలకు మహూర్తం ఫిక్స్..



**ఏపీ:** అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబర్ 18వ తేదీ ఉదయం 9 గంటలకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు, అదే రోజు ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. మొదటి రోజు సమావేశం తర్వాత.. రెండు సభల బీఏసీ సమావేశాలు జరుగుతాయి. ఈ బీఏసీ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలి.. ఎజెండా వంటి అంశాలపై నిర్ణయం తీసుకుంటారు.

మరోవైపు ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ఈ సారైనా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు హాజరవుతారా లేదా అనే అంశంపై ఆసక్తి నెలకొంది. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని వైసీపీ నేతలు చెప్తుండగా.. ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇవ్వాలని ప్రభుత్వం చెప్తోంది. రూల్స్ ప్రకారం వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదని ఏపీ ప్రభుత్వం వాదన. ఈ నేపథ్యంలో ఈసారి సమావేశాలకు కూడా వైఎస్ జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు హాజరయ్యే అవకాశాలు కనిపించడం లేదు. మరోవైపు వరుసగా 60 అసెంబ్లీ పని దినాల పాటు శాసనసభకు హజరు కాకపోతే, అనర్హత వేటు పడుతుందని ఏపీ డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఇప్పటికే స్పష్టం చేశారు.

## ఆ ప్రభుత్వ ఉద్యోగులకు పవన్ కళ్యాణ్ మరో శుభవార్త..

**ఏపీ:** పంచాయతీరాజ్ శాఖలో ప్రమోషన్లు కల్పించారు. ఒకేసారి 211 మంది అధికారులకు పదోన్నతులు లభించాయి.. ఈ మేరకు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. 53 మంది ఎంపీడీవోలకు డీఎల్‌డీవోలుగా ప్రమోషన్ వచ్చింది. మరో 158 మంది డిప్యూటీ ఎంపీడీవోలుగా, జిల్లా పరిషత్, డివిజనల్ పంచాయతీ కార్యాలయాల్లో పరిపాలనా అధికారులుగా పదోన్నతులు పొందారు. ఎన్నికల తర్వాత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగుల్లో ఆనందం నింపింది. ప్రమోషన్ల విషయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ తెలిపారు.

ఏపీ ప్రభుత్వం 156 మంది డిప్యూటీ ఎంపీడీవోలు, పరిపాలన అధికారులకు ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించింది. పంచాయతీరాజ్ శాఖలో పదేళ్లలో ఇంత భారీ సంఖ్యలో పదోన్నతులు ఇవ్వడం ఇదే మొదటిసారి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వీఆర్ కృష్ణతేజ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. 94 మంది డిప్యూటీ ఎంపీడీవోలు, మండల పరిషత్, జిల్లా పరిషత్తు, జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయాల్లోని 62 మంది పరిపాలన అధికారులు ఎంపీడీవోలుగా పదోన్నతులు పొందారు. గతంలో చాలా మంది ఎంపీడీవోలకు డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారులుగా (డీఎల్‌డీవో) పదోన్నతులు కల్పించారు. ఆ ఖాళీలను డిప్యూటీ ఎంపీడీవోలకు, పరిపాలన అధికారులకు పదోన్నతుల ద్వారా భర్తీ చేశారు. పదేళ్ల తర్వాత ఒకేసారి ఇంత మందికి పదోన్నతులు కల్పించడం విశేషం.



ఏపీ పంచాయతీరాజ్ గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు, ప్రమోషన్లు పొందిన ఉద్యోగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమోషన్లు కల్పించడంలో కీలకంగా వ్యవహరించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి కూడా ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ సీఎం ఓఎస్డీ వెంకట కృష్ణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

53 మంది ఎంపీడీవోలకు డీఎల్‌డీవోలుగా పదోన్నతులు కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇతర ఉన్నతాధికారులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు మేలు చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.



## ఫ్రీ బస్ ఎఫెక్ట్‌తో బస్సులు, బస్టాండ్లలో రద్దీ..

**అనంతపురం:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో మహిళా దొంగలు రెచ్చిపోతున్నారు. రద్దీగా ఉన్న బస్టాండ్లు, బ్యాంకుల వద్ద చోరీలకు పాల్పడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ తరహా చోరీలు పెరుగుతున్నా యి. ఈ నేపథ్యంలో అనంతపురం పోలీసులు వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తమిళనాడు సరిహద్దుల నుంచి వచ్చిన మహిళలు ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు.

అబ్బబ్బా.. ఏం తెలివయ్యా సామీ.. టెక్నాలజీ రోజురోజుకూ అప్ డేట్ అవుతున్న తీరుగానే దొంగలు కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. మొన్నటి వరకూ సందు చివర అదును చూసి.. ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసిన దొంగలు.. ఇప్పుడు నడివీధుల్లోనే రెచ్చిపోతున్నారు. ఊరి చివర శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలను టార్గెట్ చేసిన దొంగలు ఇప్పుడు ఏకంగా బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలోనే బరి తెగిస్తున్నారు. దొంగలకు ప్రభుత్వ పథకాలు కూడా సహకరిస్తూ ఉండటం విశేషం. ఏపీ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం మహిళలకు ఉచిత బస్సు పథకం – స్త్రీ శక్తి పథకం అమలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆగస్ట్ 15వ తేదీ సాయంత్రం నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమల్లోకి వచ్చింది.

స్త్రీ శక్తి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే వీలు కల్పించింది. ఆధార్ కార్డు వంటి గుర్తింపు కార్డులు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఉచిత బస్సు పథకం అమలుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల రద్దీ పెరిగింది. గతంలో బస్సులలో మహిళా ప్రయాణికుల వాటా 40 శాతం వరకూ ఉండగా.. ఇప్పుడది 60 శాతం దాటడం విశేషం. దీంతో బస్టాపులు, బస్టాండ్లలో మహిళల రద్దీ పెరిగింది. ఈ అవకాశాన్నే కొన్నిచోట్ల దొంగలు అదనుగా చేసుకుంటున్నారు. అది కూడా మహిళా దొంగలు కావటం గమనార్హం. రద్దీగా ఉన్న బస్టాపులు, బస్టాండ్లలో మహిళలే టార్గెట్‌గా చోరీలకు పాల్పడుతున్నారు. ఈ తరహా చోరీలు ఇప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువయ్యాయి.

## ఇకపై ఐదు ఎక్స్‌ప్రెస్ రైళ్లు




**ఏపీ:** ప్రజలకు రైల్వేశాఖ మరో శుభవార్త చెప్పింది.. పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కొత్తగా హాల్ట్ ఇచ్చారు. అనంతపురం జిల్లా గుత్తి, తాడిపత్రి రైల్వే స్టేషన్లలో కొన్ని రైళ్లు ఆగుతాయని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ రైళ్లకు హాల్ట్ ఇవ్వడంతో ప్రయాణికులకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. గుత్తి జంక్షన్‌లో నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబరు–16351) రాత్రి 10.54 నుంచి 10.55 గంటల వరకు ఆగుతుంది. ముంబై సీఎస్ఎంటీ–నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబరు–16352) అర్ధరాత్రి 2.14 నుంచి 2.15 గంటల వరకు ఆగుతుంది.

తాడిపత్రి జంక్షన్‌లో ముంబై సీఎస్ఎంటీ–నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబరు–16352) అర్ధరాత్రి 1.29 నుంచి 1.30 గంటలకు ఆగుతుంది. తిరుపతి–ఔరంగాబాద్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబరు–17622) అర్ధరాత్రి 2.09 నుంచి 2.10 గంటల వరకు ఆగుతుంది. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్–అహ్మదాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబరు–20953) తెల్లవారుజామున 4.39 నుంచి 4.40 గంటల వరకు ఆగుతుంది. అనంతపురం లోక్‌సభ పరిధిలో రైల్వేకు సంబంధించి మరికొన్ని విజ్ఞప్తులు రైల్వే బోర్డు పరిశీలనలో ఉన్నట్లు ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ తెలిపారు. త్వరలో అవి కూడా పరిష్కారం అవుతాయన్నారు. అనంతపురం, రాయలచెరువు, ఇతర రైల్వేస్టేషన్లలో పలు రైళ్లు ఆపేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని.. వాటికి కూడా రైల్వేశాఖ ఆమోదం తెలిపిందన్నారు. 'గుత్తి, తాడిపత్రి ప్రాంత ప్రజల విజ్ఞప్తుల మేరకు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా కృషి చేయగా.. రైల్వే బోర్డు స్పందించి పలు ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తూ ఆమోదం తెలిపింది. రాబోయే రోజుల్లో రైళ్లు గుత్తి, తాడి పత్రి స్టేషన్లలో ఆగనుండటం ద్వారా ప్రయాణికులకు సౌక ర్యం కలగనుంది' అంటూ ఎంపీ లక్ష్మీనారాయణ కార్యాల యం రైళ్లకు సంబంధించిన వివరాలను వెల్లడించింది.

## బస్సుల్లో, బ్యాంకుల్లో జాగ్రత్త.. వీళ్లు మామూలోళ్లుకాదు

**ఏపీ:** గత కొంతకాలంగా ఏపీ రాష్ట్రవ్యాప్తంగా దొంగలు రెచ్చిపోతున్నారు. అయితే, దొంగలను సీసీకెమెరాలు ఇట్టే పట్టించేస్తున్నాయి. బ్యాంకులు, బస్టాండ్లు, కిరణా షాపులు చోరీలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బస్టాండ్లలో, షాపులు, బ్యాంకుల దగ్గర చోరీలు జరుగుతున్నాయి. ఈ చోరీ సీన్ మొత్తం సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ముఖ్యంగా బస్సుల్లో రద్దీ ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు పోలీసులు. నగదు, బంగారు ఆభరణాలు తీసుకొని వెళ్లేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని.. బ్యాంకుల్లో నగదు డ్రా చేసుకున్నాక నేరుగా ఇళ్లకు వెళ్లడం మంచిది అంటున్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# మీ ఎముకలు గుల్లే

చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు కూల్ డ్రింక్స్ చాలా ఇష్టంగా తింటూ ఉంటారు. దప్పిక తీరుతుందని చల్లగా ఉండే పానీయాన్ని గడ గడ తాగేస్తుంటారు. ఇంటికి అతిథులు వచ్చినా, మనం టూర్లకు వెళ్లినా.. కూల్ డ్రింక్ కచ్చితంగా ఉండాలి. అయితే.. కూల్ డ్రింక్స్‌లో చక్కెర ఎక్కువగా ఉంటుంది తప్ప ఎలాంటి పోషకాలు ఉండవు. ఈ పానీయాలు కేవలం బరువు పెంచుతాయి తప్ప... ఎలాంటి ప్రయోజనాలు ఉండవు అని హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ చేసిన అధ్యయనంలో తేలింది. మితిమీరి కూల్ డ్రింక్స్ తాగే పురుషులకు గుండె జబ్బు వచ్చే ప్రమాదం 20 శాతం వరకు పెరుగుతుంది. శీతల పానీయాలు తాగే పిల్లలు ఏటా 3 – 5 కిలోల బరువు పెరుగుతున్నట్టు పరిశోధకులు చెబుతున్నారు. ఈ పానీయాలలోని యాసిడ్స్ దంతాల ఎనామిల్‌కు హాని కలిగిస్తాయి, ఇది దంత సమస్యలను కలిగిస్తుంది. ఇంకా, వాటిలోని కెఫిన్ నిద్రలేమికి దారితీస్తుంది. కార్బోనేటేడ్ కూల్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా సూచించారు. వీటిలోని ఫాస్పోరిక్ యాసిడ్ ) ఎముకలు, శరీరంలోని ఇతర భాగాల నుంచి కాల్షియంను లీచ్ చేస్తుంది, ఇది కాల్షియం లోపానికి దారి తీస్తుంది. దీన్నే హైపోకాల్సెమియా అని పిలుస్తారు. ఎముకల ఆరోగ్యానికి హాని చేసే పోషకాలు గురించి పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో షేర్ చేసుకున్నారు. మెగ్నీషియం ఎముకల నిర్మాణంలో భాగం అవుతుంది, ఇది ఎముకలను బలోపేతం చేయడానికి కీలక పాత్ర పోషిస్తుంది.





పొటాషియం.. ఇది మూత్రపిండాలలో కాల్షియం ఆరోగ్యకరమైన సంతులనాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది, ఇది ఎముకలు నష్టం నుంచి రక్షిస్తుంది, శరీరంలో యాసిడ్–బేస్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

విటమిన్ సి.. పండ్లు కూరగాయల్లో సమృద్ధిగా లభించే విటమిన్ సి.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది, ఎముకలు విరిగిపోకుండా కాపాడుతుంది.

ఫాస్ఫరస్.. ఎముకల పెరుగదలకు ఫాస్ఫరస్ ముఖ్యమైనది, ఎముకల అభివృద్ధికి తగినంత ఫాస్ఫరస్ తీసుకోవడం చాలా ముఖ్యం. తక్కువ సీరం ఫాస్ఫేట్ స్థాయిలు పోషకాహార లోపాన్ని సూచిస్తాయి, ఇది ఎముకల పగుళ్లు, బోలు ఎముకల ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ కె.. ఆకు కూరలలో ఉండే విటమిన్ కార్బాక్సిలేషన్ అనే ప్రక్రియ ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ఇది ఎముక ప్రోటీన్‌లను సక్రియం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. 200 కంటే ఎక్కువ ఎంజైమ్‌లలో కీలకమైన భాగం. కొల్లాజెన్ సంశ్లేషణ, ఎముక ఖనిజీకరణకు ఇది అవసరం. తగినంత ప్రోటీన్ తీసుకోవడం వల్ల కాల్షియం శోషణను మెరుగుపడుతుంది, ఇన్సులిన్ లాంటి గ్రోత్ ఫ్యాక్టర్ 1 స్రావాన్ని పెంచుతుంది, లీన్ బాడీ మాస్‌ను ప్రోత్సహించి ఎముక ఆరోగ్యాన్ని సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. ఆరోగ్యాన్ని దెబ్బతీసే కూల్ డ్రింక్స్‌కు బదులుగా పుచ్చకాయ, కర్బూజ పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలి. వీటిలోనూ చక్కెర లేకుండా తాగితే మరీ మంచిది. సాధ్యమైనంత వరకు మంచి నీటిని ఎక్కువగా తాగేందుకు ప్రయత్నించాలి.





# పిల్లలకి అస్సలు పెట్టొద్దు..

ఆహారం అనేది ఆరోగ్యం విషయంలో కీ రోల్ పోషిస్తాయి. ఈ నేపథ్యంలోనే పిల్లలకి ఇచ్చే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుల కోసం ప్రతి పేరెంట్ ఎన్నో విధాలుగా ఆలోచిస్తారు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలలో ఆహారం కీ రోల్ పోషిస్తుంది. అయితే, కొన్ని ఫుడ్స్ పిల్లలకి అస్సలు మంచిది కాదు. వీటిని తీసుకోవడం వల్ల పిల్లలకి జ్ఞాపకశక్తిని మందగించి, బ్రెయిన్‌ని బలహీనపరుస్తాయి. అవేంటో తెలుసుకోండి.

కలర్ ఫుడ్స్.. రంగురంగుల ఫుడ్స్ జిలేబీలు, రంగుల స్వీట్స్, పొడి షుగర్ ఫుడ్స్ ఆహారాలలో ఆర్టిఫీషియల్ కలర్స్ ఉంటాయి. దీని వల్ల పిల్లల్లో ఆందోళన, తలనొప్పి, హైపర్ యాక్టివిటీ, అభిజ్ఞా సమస్యలు వస్తాయి.

మెదడు అభివృద్ధిపై ట్రాన్స్‌ఫ్యాట్స్.. ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉండే ఆహారం మెదడు ఆరోగ్యం, అభివృద్ధిపై నెగెటివ్ ఎఫెక్ట్‌ని చూపిస్తాయి. ఈ కొవ్వులు ఎక్కువగా ఫ్రై చేసిన ఫుడ్స్, ప్యాకేజ్డ్ స్నాక్, హైడ్రోజనేటేడ్ నూనెలతో ప్రాసెస్డ్ ఫుడ్స్ ఉంటాయి. ఇలాంటి ఫుడ్స్ పిల్లల మెదడులో వాపుని పెంచుతాయి. అదనంగా, ఇది రసాయనిక సెరటోనిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీని ప్రభావం డిప్రెషన్, మెమరీలాస్‌కి దారికతీస్తుంది.

కెఫిన్.. చాలా మంది కాఫీలో మాత్రమే కెఫిన్ ఉంటుందనుకుంటారు. కానీ, చాక్లెట్స్, టీ, కాఫీల్లోనూ కెఫిన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల జలుబు వంటి సమస్యలు వస్తాయి. అంతేకాకుండా మరిన్ని సమస్యలు కూడా వస్తాయి. పిల్లలు రోజుకి 45 మిల్లీగ్రాముల వరకూ కెఫిన్ ఎక్కువగా ఉండే ఫుడ్స్‌ని తీసుకోవచ్చు. కెఫిన్ డ్రింక్స్ తీసుకుంటే వణుకు, భయం, నిద్రలేమి, హైపర్‌యాక్టివ్, తలనొప్పి, కడుపునొప్పులు వస్తాయి. ఇవన్నీ వారి మానసిక అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి.

షుగర్ ఫుడ్స్.. పిల్లలకి షుగర్ ఫుడ్స్ అంటే ఇష్టం. కానీ ఈ స్వీట్స్ పిల్లల బ్రెయిన్ హెల్త్‌కి మంచిది కాదు. స్వీట్స్, ఐస్‌క్రీమ్స్, కేక్స్, బేబీ ఫుడ్స్‌లో చక్కెర చాలా ఉపయోగించబడుతుంది. దీని వల్ల హైపర్ యాక్టివిటీకి కారణమవుతుంది. పిల్లల ఆకలిని ప్రభావితం చేస్తుంది.

పిల్లలు ఇష్టపడే స్నాక్స్.. పిల్లలు ప్యాకేజ్డ్ చిప్స్, బర్గర్స్, పిజ్జా, నూడుల్స్ ఇలాంటి ప్రాసెస్డ్ ఫుడ్స్ వారి మూడ్ స్వింగ్స్, ప్రవర్తనల్లో మార్పులతో పాటు తలనొప్పి, హైపర్ యాక్టివిటీ సమస్యలని పెంచుతాయి. వీటిని తీసుకోవడం వల్ల వారిలో సామర్థ్యం తగ్గుతాయి.











# మొటిమల మాయం...

ముఖ సౌందర్యాన్ని రెట్టింపు చేయడంలో పసుపుది కీలక పాత్ర. పసుపులోని యాంటీ ఎలర్జిక్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ సెప్టిక్, యాంటీ మైక్రోబియల్, యాంటీ ప్యారసైటిక్, యాంటీఆక్సిడెంట్ గుణాలు.. చర్మ సమస్యలను దూరం చేస్తాయి. అందుకే ఫేస్‌ప్యాక్, స్క్రబ్.. వంటివి తయారుచేసే క్రమంలో దీన్ని విరివిగా వాడుతుంటాం. అలాగే పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు సౌందర్య నిపుణులు.

మొటిమలు, మచ్చలను మాయం చేస్తుంది..! మొటిమల సమస్యతో బాధపడేవారికి పసుపు ఎసెన్షియల్ ఆయిల్.. గొప్ప ఔషధంలా పని చేస్తుంది. పసుసు వేళ్ల నుంచి తీసిన ఎసన్షియల్ ఆయిల్‌లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మొటిమల సమస్యను దూరం చేయడమే కాకుండా.. వాటి వల్ల వచ్చిన మచ్చలను మాయం చేస్తుంది. రాత్రి పూట పసుపు నూనెను ముఖానికి అప్లై చేసుకుని, ఉదయం శుభ్రం చేసుకుంటే.. మొటిమల సమస్య దూరం అవుతుంది. పాదల పగుళ్లు తగ్గిస్తుంది.. పసుపు అద్భుతమైన హీలింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. మీరు కాళ్ల పగుళ్లతో బాధపడుతుంటే.. పసుపు నూనె గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. మీకు కాళ్ల పగుళ్లు ఉంటే.. రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెలో కొన్ని చుక్కల పసుపు నూనెను వేసి మిక్స్ చేసి రాత్రి నిద్రపోయే ముందు కాళ్లకు అప్లై చేసుకోండి. ఇలా రోజూ చేస్తూ ఉంటే కాళ్ల పగుళ్లు తగ్గుముఖం పడతాయి. వృద్ధాప్య ఛాయలు దూరం.. పసుపు ఎసెన్షియల్ ఆయిల్‌లో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. దీని కోసం నాలుగు చెంచాల బాదం నూనెలో నాలుగు చుక్కల పసుపు ఎసెన్షియల్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో ముఖంపై సన్నని గీతలు, ముడతలు ఉన్నచోట మృదువుగా రుద్దుకోవాలి. తర్వాత ఒక టిష్యూ పేపర్ తీసుకొని ఎక్కువైన నూనెని తుడిచేసుకోవాలి. ఈ చిట్కాను రాత్రి పడుకొనే ముందు రోజూ పాటించడం ద్వారా వృద్ధాప్య ఛాయలు కనుమరుగవుతాయి.

చర్మాన్ని తాజాగా ఉంచుతుంది.. చర్మం తాజాగా ఉండటానికి... ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్‌లో పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ ఒక్క చుక్క వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖంపై రాసుకుని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ రాత్రి పడుకొనే ముందు చేయడం వల్ల అలసిన చర్మం తిరిగి తాజాదనాన్ని సంతరించుకుంటుంది.

ఈ జాగ్రత్తలు తీసుకోండి.. పసుపు వేళ్ల నూనెను నేరుగా చర్మం లేదా కురులపై ఉపయోగించకూడదు. కొబ్బరినూనె, బాదం నూనె, జొజోబా ఆయిల్.. వంటి నూనెలతో కలిపి మాత్రమే వినియోగించాలి. అలాగే దీనిని వీలైనంత తక్కువ మోతాదులోనే వాడాలి. అన్నిటికంటే ముఖ్యంగా ఈ నూనెను ఉపయోగించిన తర్వాత చర్మం చాలా సెన్సిటివ్‌గా మారుతుంది. ఫలితంగా సూర్యుడి నుంచి వెలువడే యూవీ కిరణాలను అంతగా తట్టుకో లేదు. ఇది చర్మానికి అప్లై చేసుకున్న తర్వాత ఎండలోకి వెళ్లొద్దు.











# ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు...

ఇందులో మన ఇంట్లో ఉండే ఎన్నో పదార్థాలే చాలా ఆరోగ్య ప్రయోజనాలని ఇస్తాయి. అందులో మెంతులు కూడా ఉన్నాయి. మెంతులని కూరలు, పచ్చళ్ళలో వాడతారు. అంతేకాదు, జుట్టుకి మంచి పోషణని అందించడంలో కూడా మెంతులు ముందుంటాయి. మెంతులు చేదుగా ఉన్నప్పటికీ ఇందులో పోషకాలు, మినరల్స్ శరీరానికి ఎంతో అవసరం. మెంతుల్లో ఫైబర్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో మెంతుల నీరు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం.


ఇన్‌ఫ్లమేషన్.. మెంతుల్లో ఎన్నో అణువులు ఉంటాయి. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గించడంలో సాయపడతాయి. కాబట్టి, గౌట్, ఆస్తమా వంటి సమస్యలతో బాధపడేవారు వీటిని తీసుకోవచ్చు. మెంతుల్లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ సి, నియాసిన్, పొటాషియం, ఐరన్, ఆల్కలాయిడ్స్ కలిగి ఉన్నాయి. అసిడిటీ ఉన్నవారు ప్రతిరోజూ ఉదయాన్నే నానబెట్టిన మెంతులు ఓ టీస్పూన్ తీసుకోవడం మంచిది.

జీర్ణక్రియ.. మెంతుల నీటిని తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. దీనిలోని పీచు పదార్థం అజీర్ణం, మలబద్ధకం, వాతాన్ని నయం చేస్తుంది. ఇది ఆహారం నుండి పోషకాలను బాడీ గ్రహిస్తుంది.

షుగర్.. షుగర్ ఉన్నవారికి మెంతులు ఓ గొప్ప ఔషధమని చెప్పొచ్చు. మెంతుల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి కంట్రోల్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. రోజు ఉదయాన్నే ఖాళీ కడుపుతో మెంతుల నీరు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. దీని వల్ల మధుమేహం ఉన్నవారు ఈ నీటిని తాగడం మంచిది. మరీ ముఖ్యంగా నానబెట్టి ఆ నీటిని తాగితే మంచిది.

కొలెస్ట్రాల్ తగ్గడం.. అదే విధంగా, మెంతులను ఫుడ్‌లో చేర్చడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని కరిగిపోతుంది. ముఖ్యంగా రక్తనాళాలల్లో పేరుకుపోయిన కొవ్వుని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీని వల్ల కార్డియో వాస్కులర్ వంటి వ్యాధులను దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇమ్యూనిటీ.. మెంతుల్లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇమ్యూనిటీ బలపరుస్తుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. మెంతులు వాడడం వల్ల చర్మంతో పాటు జుట్టుకి కూడా మేలు చేస్తాయి.??గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.





# ఈ రసం తాగితే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..!

బొప్పాయి పండులోనే కాదు, బొప్పాయి ఆకులోనూ పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఆకు రసం ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడానికి ఉపయోగించే అత్యంత దేశీ రెమెడీ. దీనిలోని పాపైన్, చైమోపాపైన్ వంటి ఎంజైమ్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. కడుపుఉబ్బరం, ఇతర జీర్ణరుగ్మతులను నివారిస్తుంది. ఇందులోని ఆల్కలాయిడ్ సమ్మేళనం చుండ్రు, బట్టతల రాకుండా నివారిస్తుంది. బొప్పాయి ఆకులో విటమిన్ ఏ, సి, ఇ, కె, బి అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఆకు టీ, జ్యూస్, మాత్రలు.. అనారోగ్యాల చికిత్సకు, ఆరోగ్యాన్ని రక్షించడానికి తోడ్పడతాయి. బొప్పాయి ఆకుల జ్యూస్ తాగితే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.

డెంగీ చికిత్స చేస్తుంది.. డెంగీ లక్షణాల చికిత్సకు బొప్పాయి ఆకుల రసాన్ని సాధారణంగా ఉపయోగిస్తారు. జ్వరం, అలసట, తలనొప్పి, వికారం, చర్మంపై దద్దుర్లు, వాంతులు వంటి డెంగీ లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. డెంగీతోబాధపడుతున్న వందలాది మంది వ్యక్తులపై చేసిన మూడు అధ్యయనాలు.. బొప్పాయి ఆకు సారం రక్తంలో ప్లేట్‌లెట్ స్థాయిలను విపరీతంగా పెంచడంలో సహాయపడినట్లు కనుగొన్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గిస్తుంది.. షుగర్ పేషెంట్స్ బొప్పాయి రసం తాగితే.. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది తరచూ తీసుకుంటే.. డయాబెటిస్‌కు ఔషధంగా ఉపయోగపడుతుంది. బొప్పాయి ఆకులలో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు.. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్యాంక్రియాస్‌లోని ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలను నష్టం, అకాల మరణం నుంచి రక్షిస్తుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది.. బొప్పాయి ఆకు జ్యూస్.. గ్యాస్, ఉబ్బరం, గుండెల్లో మంట వంటి జీర్ణ లక్షణాలను తగ్గిస్తుంది. బొప్పాయి ఆకులో ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇది పెద్ద ప్రోటీన్‌ను చిన్నదిగా, సులభంగా జీర్ణమయ్యే ప్రోటీన్‌లు, అమైనో యాసిడ్‌గా విభజిస్తుంది. ఇది మలబద్ధకం, గుండెల్లో మంట, ప్రకోప ప్రేగు సిండ్రోమ్ వంటి జీర్ణక్రియ సమస్యలను పరిష్కరిస్తుంది.

యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయ్.. బొప్పాయి ఆకుల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులకు చికిత్స చేయడానికి తోడ్పడుతుంది. బొప్పాయి ఆకు సారం ఆర్థరైటిస్‌తో ఉన్న ఎలుకల పాదాలలో మంట, వాపును గణనీయంగా తగ్గిస్తుందని ఒక అధ్యయనం కనుగొంది.

జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.. బొప్పాయి ఆకుల రసాన్ని తలకు అప్లై చేస్తే.. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరంలో అధిక స్థాయి ఆక్సీకరణ ఒత్తిడి జుట్టు రాలడానికి దోహదం చేస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అందువల్ల, యాంటీఆక్సిడెంట్–రిచ్ డైట్ తినడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, జుట్టు పెరుగుదలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

బొప్పాయి రసంలో యాంటీ ఫంగల్ లక్షణాలు.. చుండ్రు సమస్యను నివారిస్తాయి. బొప్పాయి రసాన్ని తాగితే.. మృదువైన, ప్రకాశవంతమైన చర్మాన్ని పొందవచ్చు. బొప్పాయిలో పాపైన్ అనే ప్రొటీన్ కరిగించే ఎంజైమ్ ఉంటుంది. ఇది ఎక్స్‌ఫోలియెంట్‌గా పనిచేస్తుంది, ఇది ఎక్స్‌ఫోలియెంట్‌గా పనిచేస్తుంది, తద్వారా దుమ్ము, చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది. మొటిమలు రాకుండా నివారిస్తుంది.

# లిక్విడ్ లిప్‌స్టిక్ వేస్తే....



లిప్‌స్టిక్ అనేది పెదాల అందాన్ని రెట్టింపు అవుతుంది. అయితే, ఇందులో లిక్విడ్ లిప్‌స్టిక్ అంటే క్రేజ్ ఉంటుంది.మరి ఈ లిప్‌స్టిక్ ఎలా అప్లై చేయాలి. ఏయే జాగ్రత్తలు తీసుకోవాలో పూర్తి వివరాలు తెలుసుకోండి.

చాలా మందికి మేకప్ వేసుకోవడం అంతగా ఇష్టం ఉండదు. కానీ, లిప్‌స్టిక్ మాత్రం వేసుకుంటారు. అయితే, అందులో లిక్విడ్ లిప్‌స్టిక్ అంటే చాలా మందికి ఇష్టం. దీనిని పెర్ఫెక్ట్‌గా అప్లై చేయకపోతే చూడ్డానికి అంత బాగోదు. పెదాలపై సరైన విధంగా లిప్‌స్టిక్ అప్లై చేయాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి.

ముందుగా మాయిశ్చరైజ్ రాయండి.. పెదాలపై లిప్‌స్టిక్ రాయడానికి ముందు మాయిశ్చరైజ్ రాయండి. దీంతో పెదాలు హైడ్రేట్ అవుతాయి. లేకపోతే లిప్‌స్టిక్ సరిగ్గా సెట్ అవ్వదు. కాబట్టి, ముందుగా మాయిశ్చరైజర్ అప్లై చేసి ఆ తర్వాత లిప్‌స్టిక్ రాయండి. అయితే, లిక్విడ్ లిప్‌స్టిక్స్ వేసేటప్పుడు ఇవన్నీ అవసరం లేదు. పెదాలు మరీ గరుకుగా ఉన్నప్పుడు మాత్రమే ఈ లిప్‌స్టిక్‌ని అప్లై చేయండి. అయితే, ఈ లిప్‌స్టిక్ అప్లై చేసే ముందు మాయిశ్చరైజర్‌ని పలుచగా రాయాలి. మీ పెదాల ఆకృతి సరిగ్గా కనిపించాలంటే ముందుగా లిప్‌లైనర్ వాడండి మనం ఏ రంగు లిప్‌స్టిక్ వాడతామో ఆ రంగులో కాస్త సన్నగా ఉండే లిప్‌లైనర్ వాడాలి. అప్పుడు దాంతో పెదాల చుట్టూ లైనింగ్ చేయండి. ఆ తర్వాత లిప్‌స్టిక్ వేయండి. తర్వాత లిప్ లైనర్‌తో రీటచ్ చేయండి. ముఖ్యంగా పెదాల మూలలని సరిచేయండి. అప్పుడు లిక్విడ్ లిప్‌స్టిక్ చాలా ఎక్కువసేపు అందంగా ఉంటాయి.

లిక్విడ్ లిప్‌స్టిక్స్ ఎక్కువగా క్రీమీ పిగ్మెంటేషన్ ఉంటుంది. కాబట్టి, ఇది ఎక్కువగా అప్లై చేయొద్దు. కేవలం ఓ స్ట్రోక్ సరిపోతుంది. రెండు మూడుసార్లు అప్లై చేయాల్సిన అవసరం లేదు. వేశాక కాసేపు ఆరనివ్వండి.

టిష్యూ.. పెదాలపై లిప్‌స్టిక్ మరీ ఎక్కువగా ఉందనిపిస్తే ఓ టిష్యూ వేసి కాస్తా కొద్దిగా నొక్కాలి. అప్పుడు ఎక్కువగా ఉన్న కలర్ పేపర్‌లోకి వెళ్తుంది. మిగిలిన లిప్‌స్టిక్ అలానే ఉంటుంది. అంతేకానీ, గుడ్డతో రుద్దడం, నీటితో కడగడం లాంటి తప్పులు మాత్రం చేయొద్దు. సూట్ అయ్యే కలర్.. మందుగా సరిపోయే లిప్ కలర్ ఎంచుకోండి. ఆపై దానికి సరిపోయే లిప్‌లైనర్ ఎంచుకోండి. సరైన లిప్ లైనర్‌తో సన్నని లిక్విడ్ లిప్‌స్టిక్‌ని వేయండి. అప్పుడు పెదాలు మంచి రంగుతో చూడ్డానికి చక్కగా కనిపిస్తాయి. ఇలా చిన్న చిన్న టిప్స్ పాటిస్తే లిప్స్ చాలా చక్కగా అందంగా కనిపిస్తాయి. అయితే, మీరు లిప్‌స్టిక్ ఎంచుకునేటప్పుడు మంచి బ్రాండ్స్ వేసుకోవడం మంచిది. ఇక మీ డ్రెస్సెస్‌కి సూట్ అయ్యే కలర్స్‌ని ఎంచుకోండి.

# సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత.. !!



ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది.



## నా పేరు చెప్పగానే నాగార్జున
# ఒప్పుకున్నారు

ఒకప్పుడు వరుస సినిమాలు, హిట్స్‌తో టాలీవుడ్‌లో టాప్ డైరెక్టర్ రేసులోకి దూసుకొచ్చారు వి.సముద్ర. టాలీవుడ్ యాంగ్రీ యంగ్‌మెన్ డాక్టర్ రాజశేఖర్ హీరోగా వచ్చిన సింహరాశి సినిమాతో దర్శకుడిగా పరిచయమైన సముద్ర.. తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకోవడంతో పాటు రాజశేఖర్‌కు తిరుగులేని హిట్ అందించారు. ఈ విజయంతో సముద్రకు అవకాశాలు క్యూకట్టాయి. ఆ తర్వాత శివరామరాజు, టైగర్ హరిశ్చంద్రప్రసాద్, సూర్యం, మహానంది, విజయదశమి, ఏవడైతే నాకెంటీ, అధినేత, పంచాక్షరి, సేవాకుడు తదితర చిత్రాలను తెరకెక్కించారు. కానీ దురదృష్టవశాత్తూ వీటిలో చాలా సినిమాలు డిజాస్టర్ కావడం, యంగ్ టాలెంట్ రాకతో వి.సముద్రని తెలుగునాట పట్టించుకునేవారే కరువయ్యారు. తెలుగులో వర్కవుట్ కాకపోవడంతో ఇతర ఇండస్ట్రీలపైనా వి సముద్ర దృష్టి సారించారు. దీనిలో భాగంగా కన్నడంలో దివంగత చిరంజీవి సర్జాగా హీరోగా రణం చిత్రాన్ని తీశారు. దర్శకుడిగానే కాకుండా రెయిన్ బో సినిమాలో నటుడిగానూ కనిపించారు. ఆ తర్వాత ఏ సినిమాకు దర్శకత్వం వహించడం కానీ, నటించడం కానీ చేయలేదు. అలా క్రమంగా సినీ పరిశ్రమకు దూరమయ్యారు వి సముద్ర. ఇటీవల వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్న ఆయన తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ పంచాక్షరి సినిమా సమయంలో కింగ్ అక్కినేని నాగార్జునపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సముద్ర. పంచాక్షరి సినిమా డీలే అయ్యిందని వార్తలు వచ్చాయి.. కానీ అది నిజం కాదు. ఆ అమ్మాయి అనుష్క అరుంధతి చేశాక ఎవరికీ చేయలేదు, డేట్స్ ఇవ్వలేదు. చంద్రకి (నాగార్జున పర్సనల్ మేకప్‌మెన్) మాట ఇచ్చింది. చంద్రకు ఇండస్ట్రీలో చాలామంది దర్శకులతో పరిచయాలు ఉన్నాయి. రామ్ గోపాల్ వర్మ బ్యాచ్ మొత్తం పరిచయమే.. కృష్ణవంశీ, పూరీ ఇలా చాలామంది ఉన్నారు. అరేయ్ ఒరేయ్ అనుకునే బ్యాచ్ వీళ్లంతా. నేను నాగార్జున గారి డేట్స్ ట్రై చేసేవాడిని. నాగార్జున గారితో తిరిగేవాడిని, అప్పటికి చంద్రగారితో పరిచయం. ఏది ఉన్నా ఈయనతోనే కలిసేవాళ్లం. నేను డైరెక్టర్ అయ్యాక సినిమాలు చేస్తుండగా.. ఇప్పుడున్న వాళ్లు నా మాట వినరు, సముద్ర అయితే మంచోడు .. మాట వింటాడని నాగార్జున గారికి విషయం చెప్పాడు అని వి సముద్ర తెలిపారు. సముద్ర చాలా మంచోడు.. సముద్రని పెట్టుకోమని చంద్రకి నాగార్జున గారు చెప్పారు. అయితే సముద్రని ఒకసారి నన్ను కలవమను అని చెప్పారట. ఆ సమయంలో నాగార్జున.. కేడీ సినిమా షూటింగ్ గోవాలో జరుగుతోంది. ఇక్కడికి తీసుకొచ్చేయ్ సముద్రని అని నాగార్జున చెప్పడంతో నేను, చంద్ర కలిసి గోవాలో సెట్‌లో ఆయనను కలిశాం. అప్పుడు నాగార్జున ఒక్కటే అన్నారు.. శ్యాంప్రసాద్ రెడ్డి అరుంధతి తీశాడు.. ఆయన పెద్ద ప్రొడ్యూసర్. ఇక్కడుంది చంద్ర.. నా మేకప్‌మెన్ అంత ప్రొడ్యూసర్ కాదు. వీడి లైఫ్ జాగ్రత్త.. అంత బడ్జెట్ పెట్టించకుండా, ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్తగా చేయ్.. ఏదైనా ఇబ్బంది ఉంటే నాతో చెప్పు అని ఈ ఒక్క మాటే చెప్పారు. కథ రెడీ అయ్యాక ఒకసారి చెప్పమని అన్నారు.



# ధనుష్ 100 కోట్ల మార్క్

బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలివుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్ గా%ొ% వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హోల్డ్ ని చూపించిన సినిమా%ొ%6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది%ొ%ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా%ొ%ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఇక సినిమా ఓవర్సీస్ లో 1 మిలియన్ రేంజ్ లో వసూళ్ళని అందుకోగా ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం.ధనుష్ కెరీర్ లో హిందీ లో ఇవి సెన్సేషనల్ కలెక్షన్స్ అని చెప్పాలి. ఓవరాల్ గా ఎక్స్ లెంట్ కలెక్షన్స్ తో కుమ్మేస్తున్న సినిమా హిందీ లో లాంగ్ రన్ లో 100 కోట్ల నెట్ కలెక్షన్స్ మార్క్ వైపు పరుగులు పెడుతూ ఉండటం విశేషం అని చెప్పాలి.ఇక సినిమా 7వ రోజున మరోసారి మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండటంతో మరోసారి 6 కోట్ల రేంజ్ కి అటూ

ఇటూగా నెట్ కలెక్షన్స్ ని అందుకునే అవకాశం ఉండగా లాంగ్ రన్ లో సినిమా ఏ రేంజ్ లో మాస్ రచ్చ చేస్తుందో చూడాలి ఇప్పుడు.



# థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం

టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన అంశం అఖండ 2 విడుదల వాయిదా. మరికొన్ని గంటల్లో సినిమా థియేటర్లలోకి విడుదల కాబోతుండగా వాయిదా పడటం అందరికీ షాక్ ఇచ్చింది. నందమూరి అభిమానులు దీనిపై తీవ్రమైన అసంతృప్తిని సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. 'ఇంత పెద్ద ప్రాజెక్ట్.. ఇంత పెద్ద స్టార్ హీరో సినిమా.. ఎలాంటి ప్లానింగ్ లేకుండా ఇలాంటి తప్పులు ఎలా జరుగుతాయి?'అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖండ 2 నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కీలక ప్రకటన చేసింది. బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'అఖండ తాండవం' కోసం తెలుగు ప్రేక్షకులతో పాటు నార్త్ ఇండియా ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా, ఆది పినిశెట్టి విలన్‌గా నటించిన ఈ సినిమా డిసెంబర్ 4న ప్రీమియర్ షోలతో ప్రారంభమై, డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సింది. అయితే విడుదలకు కొన్ని గంటల ముందు అనుకోని పరిణామాలు చోటుచేసుకోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అభిమానుల అంచనాలు, థియేటర్లలో ఏర్పాట్లు, బుకింగ్స్ అన్ని సిద్ధంగా ఉన్నా చివరి నిమిషంలో రిలీజ్‌పై సందిగ్ధత నెలకొనడంతో అందరూ నిరాశ చెందారు. అఖండ 2 తాండవం నిర్మించిన 14 రీల్స్ ప్లస్ సంస్థకు, హీరోస్ ఇంటర్నేషనల్ అనే సంస్థకు మధ్య ఉన్న పాత ఆర్థిక ఒప్పందాలు ప్రధాన వివాదంగా మారాయి. ఈ ఫైనాన్షియల్ అగ్రిమెంట్లపై తొలుత అంతర్గత చర్చలు జరిగినా, వివాదం పరిష్కారం కాకపోవడంతో హీరోస్ ఇంటర్నేషనల్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దాంతో కోర్టు సినిమా విడుదలపై స్టే విధించగా, ఇప్పటికే సిద్ధమైన దేశవ్యాప్తంగా ఉన్న షోలు, ఓవర్సీస్ స్క్రీనింగ్స్ అన్నీ నిలిచిపోయాయి. ఇండస్ట్రీ పరంగా, ప్రేక్షకులపరంగా ఇది చాలా అరుదుగా జరిగే పరిస్థితి. ముఖ్యంగా బాలకృష్ణలాంటి అగ్ర హీరో సినిమా పూర్తి స్థాయిలో ఆగిపోవడం ఇండస్ట్రీలో పెద్ద చర్చగా మారింది. అఖండ 2 విడుదలపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ఓ కీలక ప్రకటనను విడుదల చేసింది. 'అఖండ 2ని థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం. కానీ కొన్నిసార్లు ఊహించని పరిస్థితులు ఎదురవుతాయి. అందువల్ల సినిమా ఈరోజు విడుదల చేయడం సాధ్యం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఈ పరిస్థితుల్లో కూడా మాకు తోడుగా నిలిచిన బాలకృష్ణ గారికి, దర్శకుడు బోయపాటి శ్రీనుకు కృతజ్ఞతలు. అఖండ 2 ఎప్పుడెప్పుడు వచ్చినా బ్లాక్‌బస్టర్ అవడం ఖాయం. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం" అని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో అఖండ 2 మేకర్స్ సోషల్ మీడియాలో ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన రావడంతో అభిమానుల్లో మరోసారి కన్ఫ్యూజన్ మొదలైంది.

'అఖండ 2' రిలీజ్ సమస్యల మధ్య బండ్ల గణేష్ మాట్లాడిన పాత వీడియో మళ్లీ వైరల్ అవుతోంది. ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే గణేష్, రామ్ చరణ్‌పై ఒక సంఘటనను గుర్తుచేశారు. గోవిందుడు అందరివాడేలే విడుదలకు ముందు భారీ బకాయిలతో ఇబ్బంది పడుతున్నప్పుడు, రామ్ చరణ్ తన రెమ్యూనరేషన్ కంటే ముందుగా "ముందు సినిమా రిలీజ్ అయ్యేలా చూసుకో, నా విషయం తర్వాత చూద్దాం" అంటూ ధైర్యం చెప్పాడని తెలిపారు. అఖండ 2 ఆర్థిక వివాదాలు నడుస్తున్న సమయంలో ఈ వీడియో వెలుగులోకి రావడంతో టాలీవుడ్‌లో పెద్ద చర్చకు దారితీసింది. టాలీవుడ్‌లో నిర్మాతగా, రాజకీయ కార్యకర్తగా, సోషల్ మీడియాలో తన బహిరంగ వ్యాఖ్యలతో ఎప్పుడూ హైలైట్ అవుతూ ఉండే పేరు బండ్ల గణేష్ . ఆయన మాట్లాడితే వివాదం రావడం సహజంగా మారిపోయింది.

# వాళ్లకి సెటిల్ చెయ్ అన్నాడు..



క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో చిత్రాల్లో నటించిన ఆయన 'గబ్బర్ సింగ్' ద్వారా స్టార్ ప్రొడ్యూసర్‌గా మారారు. ఆ తర్వాత చేసిన కొన్ని సినిమాలలో ఎదురైన సమస్యలు, ఆర్థిక వివాదాలు తరచూ ఆయన పేరును హాట్ టాపిక్‌గా మార్చాయి. తాజాగా 'అఖండ 2' సినిమా విడుదల సమస్యల నేపథ్యంలో బండ్ల గణేష్ చెప్పిన ఒక పాత సంఘటన మళ్లీ వైరల్ అవుతోంది. రామ్ చరణ్ గురించి ఆయన చెప్పిన సంగతులు సోషల్ మీడియాలో పెద్ద చర్చనీయాంశం అయ్యాయి.ఇటీవల అఖండ 2 విడుదలకు గంట ముందు షోలు రద్దు కావడం, ప్రొడ్యూసర్స్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల సమస్యలు బయటపడటం సినీ పరిశ్రమను కుదిపేశాయి. చిన్న సినిమాలే కాకుండా స్టార్ హీరో బాలకృష్ణ చిత్రం ఇలాంటి సమస్యల్లో పడటం అందరినీ ఆశ్చర్యపరిచింది. సినిమా కాపీ ఇప్పటికే థియేటర్లకు చేరినా, సమస్యలన్నీ ఒక్కసారిగా చుట్టుముట్టడం చూసి ఇండస్ట్రీలో నిర్మాతలు ఎదుర్కొనే కష్టాలు మరోసారి చర్చనీయాం శంగా మారాయి. ఇదే సమయంలో బండ్ల గణేష్ గతంలో ఓ ఇంటర్వ్యూలో రామ్ చరణ్ గురించి చెప్పిన సంఘటన హైలైట్ అయింది. రామ్‌చరణ్ గురించి వచ్చిన ఆ వీడియోలో మాట్లాడుతూ.. ఆయన గతంలో నిర్మించిన ' గోవిందుడు అందరివాడేలే ' సినిమా సమయంలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులను గుర్తు చేసుకున్నారు. ఆ చిత్రం విడుదలకు ముందు రోజు ఎంతోమంది వ్యక్తులకు డబ్బులు కట్టాల్సిన పరిస్థితిలో తానున్నానని, అలాగే హీరో రామ్ చరణ్‌కు తనకు రెండు కోట్లు రేమ్యూనరేషన్ బాకీ ఉన్నా, ఆ విషయం మీద చరణ్ ఎలా వ్యవహరించాడో బండ్ల గణేష్ చెప్పిన మాటలు నెటిజెన్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. 'సినిమా రిలీజ్‌కు ముందు రోజు రామ్‌చరణ్ నన్ను ఇంటికి పిలవడంతో టెన్షన్ పడ్డా. అప్పటికే తనకి రూ.2 కోట్ల రెమ్యునరేషన్ బాకీ ఉంది. దీంతో చరణ్ ఇప్పుడు డబ్బుల గురించి అడుగుతాడేమో అనుకున్నా. అయితే చరణ్ ఇంటికి వెళ్లిన తర్వాత అసలు విషయం తెలిసింది. ముందు సినిమా రిలీజ్ అయ్యేలా చూడు. మిగతా వాళ్లందరికీ క్లియర్ చెయ్. నా రెమ్యూనరేషన్ తర్వాత చూసుకుందాం అని రామ్ చరణ్ నాకు ధైర్యం చెప్పి టీ, బిస్కట్లు ఇచ్చి పంపాడు' అని బండ్ల గణేష్ ఎమోషనల్‌గా వివరించారు. అంత చిన్న వయస్సులోనే రామ్ చరణ్ చూపిన మెచ్యూరిటీ, నిర్మాతల పట్ల చూపించిన గౌరవం నిజంగా గుర్తుంచుకోదగ్గదని అన్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.